# ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్

APSSDC

## ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్

CIN : U01112TG1976SGC002015

రిజిష్టర్డ్ ఆఫీస్ 5-10-193, రెండవ అంతస్తు, హాకా భవనము, హైదరాబాదు - 500 004.

Tel : 040-23236238 e-mail : apseedspeshi@gmail.com website : www.apseeds.in

## నోటీసు

సభ్యులకు,

తేది 15.03.2017 బుధవారం ఉదయం 11.00 గంటలకు "ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్" యొక్క వాయిదాపడిన 39వ వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశము ఈ క్రింద తెలుపబడిన కార్యక్రమములను నిర్వర్తించుటకుగాను సమావేశ మందిరము, APSSDC Ltd. హైదరాబాదు నందు జరుపబడునని తెలియజేయడమైనది.

**సాధారణ కార్యక్రమము :**

1) 31.03.2016 తేదీకి తయారు చేయబడిన ఆస్తి, అప్పుల పట్టిక అదే తేదికి ముగిసిన సంవత్సరమునకు తయారు చేయబడిన లాభనష్టముల పట్టిక, వాటిమీద ఆడిటర్ల నివేదికలు, వాటిపై భారతప్రభుత్వపు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వారి వ్యాఖ్యలు ఏమైనా వున్నచో అట్టి వ్యాఖ్యలను పరిశీలించి ఆమోదించుట.

2) బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సిఫార్సుల మేరకు తేదీ 31.03.2016 తో అంతమయిన ఆర్థిక సంవత్సరానికి వాటా ఒక్కింటికి రూ. 25/- చొప్పున డివిడెండు చెల్లించుటకు ఆమోదించుట.

**ప్రత్యేక కార్యక్రమము**

1. సంస్థ యొక్క రిజిష్టర్డ్ కార్యాలయమును 5-10-193, 2వ అంతస్తు, హాకా భవన్, హైదరాబాదు (T.S.) నుండి 4/150, ఏలూరు రోడ్డు, ప్రసాదంపాడు, రామవరప్పాడు పోస్టు, విజయవాడ (A.P.) నకు తరలించుటకు సభ్యుల ఆమోదముతో కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు పంపుటకు పరిశీలించుట గురించి, పరిశీలించిన పిమ్మట సరియైనచో యధాతథంగా గాని సవరణలతో గాని ఈ క్రింది విధంగా ప్రత్యేక తీర్మానముగా ఆమోదించుట.

కంపెనీల చట్టము2013 సెక్షన్ 12,13 (4) మరియు ఇతర వర్తించు చట్టమునందలి నిబంధలను ననుసరించి మరియు రీజనల్ డైరెక్టరు ఆంధ్రప్రదేశ్ మరియు వర్తించు ఇతర అధారిటీల ధృవీకరణలకులోబడి సంస్థ యొక్క సభ్యులు ఆమోదము తెలుపుచూ సంస్థ యొక్క రిజిష్టర్డు కార్యాలయమును 5-10-193, 2వ అంతస్తు, హాకా భవన్, హైదరాబాదు (T.S.) నుండి 4/150, ఏలూరు రోడ్డు, ప్రసాదంపాడు, రామవరప్పాడు పోస్టు, విజయవాడ (A.P.) నకు తరలించుటకై తీర్మానించడమైనది.

కంపెనీల చట్టము 2013 నందలి సెక్షన్ 12 మరియు వర్తించు ఇతర నిబంధనలనుసరించి సంస్థ యొక్క రిజిష్టర్డు ఆఫీసును 5-10-193, 2వ అంతస్తు, హాకా భవన్, హైదరాబాదు (T.S.) నుండి 4/150, ఏలూరు రోడ్డు, ప్రసాదంపాడు, రామవరప్పాడు పోస్టు, విజయవాడ (A.P.) నకు మార్చుటకు అవసరమగు చర్యలను తీసుకొనుటకు శ్రీ సూర బాలకృష్ణ, IDES మరియు శ్రీ జి. నీలకంఠా రెడ్డి సంస్థ యొక్క డైరెక్టర్లను మరియు శ్రీ మనోజ్ కుమార్ కోయల్కర్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ M/s. ఎ.జి.ఆర్. రెడ్డి & కో. వార్లకు ఇందుమూలముగా అనేక విధములైన అధికార హక్కులను కల్పిస్తూ వారు సరిజూసుకొని సంతకముచేసి దాఖలుచేయుటకు రీజనల్ డైరెక్టరు / సంబంధిత రాష్ట్ర ప్రభుత్వము, చట్ట బద్ద సంస్థ / అధికారిక / కంపెనీల రిజిష్ట్రారు వార్ల ఎదుట హాజరై ధృవీకరణ, ఫిర్యాదులు, సమర్థించుట / వాదనలు, ప్రమాణముల, సమాధానములు మరియు అవసరమైన మరిన్ని చర్యలు తీసుకొనుటకు తీర్మానించడమైనది.

పై తీర్మానమును అమలు పరచుటకై బలము చేకూర్చుటకు బోర్డు ఇందుమూలముగా అవసరమైన అన్ని చర్యలు, పత్రములు, విషయములకొరకై అవసరమైన పత్రములను వ్రాతపూర్వకముగా దాఖలు పరచుటకుకూడ అధికారమిచ్చుచూ తీర్మానించడమైనది.

బోర్డువారి ఆదేశానుసారము

సం./-

**సూర బాలకృష్ణ,** IDES,

వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్.

స్థలము : హైదరాబాద్

తేది : 21.02.2017

**గమనిక:**

1) సమావేశమునకు హాజరై ఓటు వేయుటకు అర్హుడైన సభ్యుడు తనకు ప్రత్యామ్నాయంగా ప్రాక్సీని పంపవచ్చును. సదరు ప్రాక్సీ కంపెనీ సభ్యుడు కానవసరంలేదు. పూర్తి చేయబడిన ప్రాక్సీ ఫారము సమావేశమునకు 48 గంటలకు ముందుగా రిజిష్టర్డ్ కార్యాలమునందు దాఖలు చేయవలయును.

2) తేది 07.12.2016న జరిగిన 188వ బోర్డు సమావేశమందు ప్రతి షేరుకు రూ. 25/- చొప్పన డివిడెండు ఆంధ్ర మరియు రాయలసీమ జోన్ వాటాదారులకు ఇచ్చుటకుగాను సిఫారసు చేయడమైనది. దీనిని సభ్యులు ఆమోదించిన యెడల కాలవ్యవధి లోపల చెల్లించబడును.

3) కంపెనీల చట్టము 2013 సెక్షన్ 124 ననుసరించి చెల్లింపబడని మరియు క్లైం చేయబడని 7 సంవత్సరములు దాటిన డివిడెండ్లను ఇన్వెస్టార్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ (IEPF) కు బదిలీచేయవలసియున్నది. వాటాదారులు ఈ క్లైం చేయని డివిడెండ్లను (IEPF) కు మార్చక ముందే క్లైం చేసుకోవలసినదిగా కోరడమైనది (మునపటి కంపెనీల చట్టము, (1956) సెక్షన్ 205 A ననుసరించి)

4) కంపెనీల చట్టము, 2013 సెక్షన్ 189 ప్రకారము నిర్వహించబడు డైరెక్టర్లకు ఆసక్తికలిగిన కాంట్రాక్టు లేదా ఏర్పాట్ల యొక్క రిజిష్టరు సభ్యుల తనిఖీనిమిత్తం AGM నందు అందుబాటులో ఉంచబడును.

5) వార్షిక సర్వసభ్యసాధారణ సమావేశ సమయమునకు 24 గంటల ముందుగా ఓటు చేయుటకు హక్కుకలిగిన ఏ సభ్యుడైనను ప్రాక్సీల గురించిన విషయమై సంస్థ యొక్క కార్యాలయము పనివేళందు తనిఖీ చేసుకో వచ్చును. ఈ ప్రాక్సీలు తనిఖీ చేసుకోదలచినవారు 3 రోజుల ముందుగా వ్రాతపూర్వకముగా సంస్థకు తెలియపరచవలెను.

6) సభ్యులు తగు వివరములతో నింపిన అనగా ఫోటో గుర్తింపు మరియు వాటాదారుని గుర్తింపు / పోలియో నెం వివరములు కలిగిన హాజరు పత్రమును సమావేశపు ప్రవేశద్వారమునందు సమర్పించవలసినదిగా కోరడమైనది.

7) పై ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన లాభ నష్టముల పట్టిక, ఆస్తి అప్పుల పట్టిక ఇందువెంట జతపరచడమైనది. వివరణాత్మకమైన వార్షిక నివేధికలు హెడ్ ఆఫీసు నందు పొందగలరు. మరియు www.apseeds.net నందుచూడగలరు

**కంపెనీల చట్టము 1956 సెక్షన్ 173 (2) ననుసరించి వివరణాత్మక పట్టిక**

**ప్రత్యేక కార్యక్రమము 1వ అంశము**

ప్రస్తుతము సంస్థ యొక్క రిజిష్టర్డు ఆఫీసు తెలంగాణ నందలి హైదరాబాదులో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రములుగా విడిపోయినందున ఈ సంస్థ యొక్క రిజిష్టర్డు కార్యాలమును తెలంగాణ రాష్ట్రము నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు మార్చవలసియున్నది.

అందువలన సంస్థయొక్క రిజిష్టర్డు ఆఫీసును ప్రస్తుత ప్రదేశము 5-10-193 2వ అంతస్తు, హాకా భవన్, హైదరాబాదు (T.S.) నుండి 4/150, ఏలూరు రోడ్డు, ప్రసాదంపాడు, రామవరప్పాడు పోస్టు విజయవాడ (A.P.) కు మార్చుటకు ప్రతిపాదించబడినది.

కంపెనీల చట్టము 2013 సెక్షన్ 12 మరియు 13 (4) ననుసరించి సంస్థ యొక్క రిజిష్టర్డు ఆఫీసును స్థానిక హద్దులకు అవల ఏదేని నగరము, పట్టణము లేక గ్రామము లేక రాష్ట్రము నకు మార్చవలెనన్న రీజినల్ డైరెక్టరు, సదరన్ రీజియన్, ఆంధ్రప్రదేశ్ వారి దృవీకరణకై సంస్థ యొక్క సభ్యులు ప్రత్యేక తీర్మానము ద్వారా ఆమోదించవలసియున్నది. అందువలన మీ యొక్క అంగీకారమునకై డైరెక్టర్లు సిఫారసు చేస్తున్నారు. సవరింపబడిన మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ రిజిష్టర్డు ఆఫీసునందు సభ్యుల పరిశీలనకై కార్యాలయపనివేళలందు అందుబాటులోనున్నది.

ఈ తీర్మానములో ఏడైరెక్టర్‌కుగాని, వారి బంధువులకు గాని ఎటువంటి ఆసక్తిగాని, ప్రయోజనముగాని లేదు.

బోర్డువారి ఆదేశానుసారము

సం./-

**సూర బాలకృష్ణ,** IDES,

వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్.

స్థలము : హైదరాబాదు

తేది : 21.02.2017

# ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్

APSSDC

## 31 మార్చి 2016 నాటికి ఆస్తి అప్పుల పట్టిక

రూ. లక్షలలో

| వివరములు | నోట్ నెం. | 31.03.2016 నాటికి | | 31.03.2015 నాటికి | |
|---|---|---|---|---|---|
| I. ఈక్విటి మరియు అప్పులు | | | | | |
| (1) వాటాదారుల నిధులు | | | | | |
| (a) వాటా మూలధనము | 2.1 | 275.80 | | 275.80 | |
| (b) నిధులు మరియు మిగులు | 2.2 | 7,114.23 | | 8,553.12 | |
| | | | 7,390.03 | | 8,828.93 |
| (2) వర్తమానం కాని అప్పులు | | | | | |
| (a) దీర్ఘకాలిక ఋణము | 2.3 | 13,362.07 | | 13,362.07 | |
| (b) ఇతర దీర్ఘకాలిక అప్పులు | 2.5 | 3,747.31 | | 3,589.28 | |
| (c) దీర్ఘకాలిక కేటాయింపులు | 2.6 | 952.75 | | 787.96 | |
| | | | 18,062.13 | | 17,739.31 |
| (3) ప్రస్తుతపు అప్పులు | | | | | |
| (a) వాణిజ్యపరముగ చెల్లించవలసినవి | 2.7 | 8,857.48 | | 4,925.61 | |
| (b) ఇతర ప్రస్తుత అప్పులు | 2.8 | 2,927.62 | | 2,716.23 | |
| (c) స్వల్పకాలిక కేటాయింపులు | 2.9 | 510.93 | | 483.65 | |
| | | | 12,296.03 | | 11,861.05 |
| మొత్తము | | | 37,748.19 | | 38,429.29 |
| II. ఆస్తులు | | | | | |
| (1) వర్తమానం కాని ఆస్తులు | | | | | |
| (a) స్థిరాస్తులు, ప్రత్యక్ష ఆస్తులు | 2.10 | 368.92 | | 412.09 | |
| (b) నిర్మాణములో ఉన్న పెట్టుబడి పనులు | 2.11 | 689.02 | | 1,285.21 | |
| (c) దీర్ఘకాలిక అప్పులు మరియు బయానాలు | 2.12 | 1,744.51 | | 1,405.32 | |
| (d) ఇతర వర్తమానం కాని ఆస్తులు | 2.13 | 9.00 | | 10.41 | |
| (e) వాయిదా పడిన పన్ను ఆస్తులు | 2.4 | 34.24 | | 21.29 | |
| | | | 2,845.69 | | 3,134.32 |
| (2) ప్రస్తుతపు ఆస్తులు | | | | | |
| (a) సరుకుల జాబితా | 2.14 | 6,880.23 | | 10,099.82 | |
| (b) వాణిజ్యపరముగా రావలసినవి | 2.15 | 3,852.74 | | 3,843.51 | |
| (c) నగదు మరియు నగదు సమానములు | 2.16 | 10,457.86 | | 7,005.43 | |
| (d) స్వల్పకాలిక అప్పులు బయానాలు | 2.17 | 3,192.07 | | 2,847.30 | |
| (e) ఇతర ప్రస్తుతపు ఆస్తులు | 2.18 | 10,519.61 | | 11,498.90 | |
| | | | 34,902.50 | | 35,294.96 |
| మొత్తము | | | 37,748.19 | | 38,429.29 |

అదే తేదీగల మా నివేదిక ప్రకారము
**మెస్సర్స్ కె.ఆర్. బాపూజి అండ్ కో.**
చార్టర్డ్ అకౌంటెంట్స్
ఫరమ్ రిజిస్ట్రేషన్ నెం.: 00395S

బోర్డ్ తరపున

సం.
**(పి.వి.ఎస్.ఎస్. సుబ్బారావు)**
మేనేజర్ (పి&ఎ) సిఎస్.ఇన్‌ఛార్జ్

సం.
**(వై. పిచ్చి రెడ్డి)**
మేనేజరు (ఫైనాన్స్) I/C

సం.
**(పి.ఆర్. సతీష్)**
భాగస్తులు
సభ్యత్వ నెం. 219432

సం.
**( జి. నీలకంఠా రెడ్డి)**
డైరెక్టరు
DIN No 07005885

సం.
**(సూర బాలకృష్ణ, IDES, )**
వి.సి. & మేనేజింగ్ డైరెక్టరు
DIN No 07579767

స్థలము : హైదరాబాదు
తేది: 21.12.2016